జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 19 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 6

## పదవ తరగతి ఫలితాలు
# భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు

జిల్లా కలెక్టర్
జితేష్ వి. పాటిల్

*కొత్తగూడెం , ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి :*




పదవ తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలు సాధించడానికి మార్గదర్శకాలు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళ వారం కొత్తగూడెం పట్టణంలోని అంబేద్కర్ భవన్ షెడ్యూల్

మిగతా 2 లో...

రాజకీయ జోక్యంతో సింగరేణికి సుస్తీ..
విచ్చలవిడిగా వ్యవహరిస్తున్న యంత్రాంగం..?
అవినీతికి అడ్డున్న అధికారులపై వేటు..!
భయం గుప్పెట్లో సంస్థ ఉద్యోగులు..
ప్రభుత్వ తీరును తప్పుపట్టిన కూనంనేని..
కొత్త డైరెక్టర్లకు సవాళ్లే ..

2 లో..




# సింగరేణికి సుస్తీ..!?

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

క్రమశిక్షణ లేని ఆర్భాటాల కార్యాచరణ.. సన్నగిల్లిన ఉద్యోగ భద్రత.. మితిమీరిన రాజకీయ జోక్యపు చట్రంలో బందిఅయ్యి సింగరేణికి ప్రస్తుతం సుస్తీ చేసిందని కోల్ బెల్ట్ ప్రాంతాలలో ప్రచారం నడుస్తోంది. 136 సంవత్సరాల చరిత్రలో సింగరేణి ఎన్నడు చవిచూడని కుటిల రాజకీయ క్షోభని నేడు ఎదుర్కొంటోంది. "సమర్థత గల అధికారులపై వేటు - సమస్య పరిష్కారానికై రేటు" అన్న ధోరణిలో గత కొంతకాలంగా సంస్థలో పరిపాలన కొనసాగుతోంది. కొందరు అధికారులు పదవి వ్యామోహానికై "రాయబారాల రెక్కలు తొడుక్కొని" కంపెనీ లో జరగాల్సిన అతి చిన్న అంశాలను కూడా రాజకీయం చేస్తూ.. ఉన్నత స్థాయి మెప్పు పొందేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈ నేపథ్యంలో సమర్థత గల అధికారులపై అనైతిక వేటు వేస్తూ.. సంస్థ ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తున్నారు. గత కొంతకాలంగా సంస్థలో జరుగుతున్న కొన్ని పరిణామాలు వీటికి అద్దం పడుతోంది.

## ఏసీబీకి చిక్కిన...
# అవినీతి తిమింగలాలు

–రూ 30వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన రేంజర్, బీట్ ఆఫీసర్

–ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే 1064కు సమాచారం ఇవ్వాలి

ఏసిబి డిఎస్పి వై. రమేష్

*ఇల్లందు, ఫిబ్రవరి 18, ప్రజాజ్యోతి :*




ఇల్లెందు మండలంలోని కొమరారం అటవీశాఖ రేంజ్ అధికారి రెంటాల ఉదయ్ కుమార్, మాణిక్యారం బీట్ ఆఫీసర్ నునావత్ హరిలాల్ రూ. 30 వేలు లంచం తీసుకుంటుండగా మంగళవారం అటవీ శాఖ కార్యాలయంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్పి వై. రమేష్ మాట్లాడుతూ

మిగతా 2 లో...

# వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి :*




రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు

మిగతా 2 లో...

## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలాలు

(మొదటి పేజీ తరువాయి...)

రహదారి పని నిమిత్తం పట్టా భూమి నుంచి గ్రావెల్ తోలుకునేందుకు గుత్తేదారు నుంచి రు.30 వేలు డిమాండ్ చేశారన్నారు. దింతో సదరు బాధితులు ఏసిబిని ఆశ్రయించగా, రేంజర్ రెంటాల ఉదయ్ కుమార్ సూచనల మేరకు అటవీ శాఖ కార్యాలయంలో కాంట్రాక్టర్ వద్ద నుంచి మాణిక్యారం బిట్ ఆఫీసర్ సునావత్ హరిలాల్ రూ. 30 వేలు తీసుకుంటుండగా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1064, లేదా ఏసిబి డిఎస్పి వై. రమేష్ 9154388981 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఏసీబీకి ఫిర్యాదు చేసిన వారు వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఏసీబీ ని ఆశ్రయించిన వ్యక్తికి సంబంధించిన పని చట్టబద్ధమైనదైతే సంబంధిత అధికారులతో మాట్లాడి పని పూర్తి చేయించడం జరుగుతుందన్నారు. కాగా మండలంలోని బోయితండా నుండి స్మశాన వాటిక వరకు మట్టి రోడ్డు నిర్మాణం కోసం రూ. 1. 50 లక్షలు మంజూరైనట్లు తెలుస్తుంది. పట్టా భూమి నుంచి గ్రావెల్ తోలుకునేందుకు కాంట్రాక్టర్ ముందుగా రూ. 20వేలు లంచంగా ఇచ్చినట్లు సమాచారం. మరల గ్రావెల్ తీస్తుండగా అటవీ శాఖ సిబ్బందిని పంపించి జెసిబిని, ట్రాక్టర్ ను పట్టుకొచ్చినట్లు తెలుస్తుంది. జెసిబి ట్రాక్టర్ ను విడిచి పెట్టేందుకు మరల రూ. 15 వేలు లంచం తీసుకున్నట్లుగా సమాచారం. అయినప్పటికీ మరల గ్రావెల్ తోలుకునేందుకు రూ. 50 వేలు డిమాండ్ చేయగా మాట్లాడి రూ. 30 వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇలా ప్రభుత్వ జీతాలు రూ. లక్షల్లో తీసుకుంటూ మరల లంచాలకు అలవాటు పడడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలి

(మొదటి పేజీ తరువాయి...)




త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించాలి. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన జడ్పీ సీఈవో నాగలక్ష్మి , జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి శాసనమండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మిషన్ భగీరథ ఈ ఈ లు తిరుమలేష్, నలిని,జిల్లా విద్యుత్ శాఖ అధికారి జి. మహేందర్ , నీటి పారుదల శాఖ ఈ ఈ రాంప్రసాద్, పౌర సరఫరాల శాఖల అధికారులు త్రినాధ్ బాబు, రుక్మిణి, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన స్వామి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణికి సుస్తీ..!?

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి**



క్రమశిక్షణ లేని ఆర్భాటాల కార్యాచరణ.. సన్నగిల్లిన ఉద్యోగ భద్రత.. మితిమీరిన రాజకీయ జోక్యపు చట్రంలో బందిఅయ్యి సింగరేణికి ప్రస్తుతం సుస్తీ చేసిందని కోల్ బెల్ట్ ప్రాంతాలలో ప్రచారం నడుస్తోంది. 136 సంవత్సరాల చరిత్రలో సింగరేణి ఎన్నడు చవిచూడని కుటిల రాజకీయ క్షోభని నేడు ఎదుర్కొంటోంది. "సమర్థత గల అధికారులపై వేటు – సమస్య పరిష్కారానికై రేటు" అన్న ధోరణిలో గత కొంతకాలంగా సంస్థలో పరిపాలన కొనసాగుతోంది. కొందరు అధికారులు పదవి వ్యామోహానికై "రాయబారాల రెక్కలు తొడుక్కొని" కంపెనీ లో జరగాల్సిన అతి చిన్న అంశాలను కూడా రాజకీయం చేస్తూ.. ఉన్నత స్థాయి మెప్పు పొందేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈ నేపథ్యంలో సమర్థత గల అధికారులపై అనైతిక వేటు వేస్తూ.. సంస్థ ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తున్నారు. గత కొంతకాలంగా సంస్థలో జరుగుతున్న కొన్ని పరిణామాలు వీటికి అద్దం పడుతోంది.

### సమర్థవంతంగా విధులు నిర్వహిస్తే సమస్యలు తప్పవా..?

సమర్థవంతంగా విధులు నిర్వహిస్తే సమస్యలు తప్పవా అన్న ప్రశ్నలు ప్రస్తుతం సింగరేణియుల మనసులను కలచివేస్తోంది. సంస్థలో గత కొంతకాలంగా జరుగుతున్న పరిణామాలు ఈ ప్రశ్నలకు ప్రత్యేక ఉదాహరణలుగా నిలుస్తున్నాయి. కంపెనీలో ఎలాంటి అవకతవకలకు చోటు ఇవ్వకుండా కష్టించి విధులు నిర్వహిస్తు.. సమర్థులు, సౌమ్యులు అని పేరు గణించిన అధికారుల పట్ల సింగరేణి యాజమాన్యం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరే ఈ ప్రశ్నలకు కారణం. మూడు దశాబ్దాలకు పై చిలుకు సింగరేణికి నిభద్దత గల సేవలందించిన ఇద్దరు డైరక్టర్ స్థాయి అధికారుల పట్ల యాజమాన్యం వ్యవహరించిన తీరు ప్రస్తుతం తీవ్ర వివాదాస్పదమవుతుంది. కంపెనీ వృద్ధి కోసం శక్తి వంచన లేకుండా విధులు నిర్వహిస్తూ కీలకమైన డైరెక్టర్ స్థానం వరకు ఎదిగిన ఎన్వీకే. శ్రీనివాస్ , జి. వేంకటేశ్వర రెడ్డి లను యాజమాన్యం అనూహ్యంగా ఆ స్థానాల నుండి తప్పించింది. అయితే ఈ ఇరువురిని ఎందుకు ఆ స్థానాల నుండి తప్పించారో ఇప్పటివరకు యాజమాన్యం అధికారికంగా ఎలాంటి ప్రకటన చెయ్యకపోవడం గమనార్హం.

### ఇద్దరు సమర్థులే..

ఫిబ్రవరి 1, 2023న డైరెక్టర్ ఆపరేషన్, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ గా బాధ్యతలు చేపట్టిన ఎన్వికే. శ్రీనివాస్, జి.వెంకటేశ్వర రెడ్డి లపై ఇప్పటివరకు ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవు. పైగా ఇద్దరు అధికారులు సంస్థ ఉనికి, అస్తిత్వం కోసం అహర్నిశలు శ్రమించే వ్యక్తులుగా పేరుగాంచారు. ఈ ఇరువురు డైరెక్టర్లు ఆ స్థానంలో పూర్తిస్థాయిలో కొనసాగిన 2023 – 24 ఆర్థిక సంవత్సరం గాను సంస్థ నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని ఛేదించింది. సంస్థ ఉన్నతికి ఇంతలా శ్రమించిన అధికారుల పట్ల ఉన్నత స్థాయి వర్గాలు ఈ విధంగా వ్యవహరించడం పట్ల కోల్ బెల్ట్ వ్యాప్తంగా అసహన ఛాయలు కమ్ముకున్నాయి. అయితే ఈ అధికారులను తప్పించిన తీరు అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఎన్వీకె. శ్రీనివాస్ ను కోల్ ఇండియా స్థాయిలో జరిగే రెస్క్యూ పోటీలకు పంపిస్తున్నట్టు పుకారులేపి కొంతకాలం నుండి లాంగ్ లీవ్ పేరిట కాలయాపన చేశారు. ప్రస్తుతం అప్మెల్ అనే సింగరేణి సంబంధిత కంపెనీకి బదిలీ చేశారు. అయితే ఇక్కడ సాధారణ డిజిఎం స్థాయి హోదాతో కొనసాగే స్థానాన్ని సంస్థలో కీలకమైన డైరెక్టర్ పా గా విధులు నిర్వహించిన అధికారికి అంటగట్టడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇతనికి మరో 17 నెలల పాటు పదవి కాలం ఉంది. సంస్థలో డైరెక్టర్ పా, ఆపరేషన్ గా కీలక బాధ్యతలు నిర్వహించిన అధికారికే ఉద్యోగ, పదవి భద్రత కరువైందంటే సింగరేణి ఎలాంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటుందో అవగతం అవుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. మరో డైరక్టర్ వేంకటేశ్వర రెడ్డి పరిస్థితి వర్ణనాతీతంగా మారింది. ఎన్వికే శ్రీనివాస్ ను ఆ హోదా నుండి తప్పించిన తర్వాత డైరెక్టర్ పా స్థానం ఇతనికి వరించింది. ఆ స్థానానికే వన్నెతెచ్చేలా ఈ అధికారి అహర్నిశలు శ్రమించి విధులు నిర్వహించిన.. సింగరేణి యాజమాన్యం, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం వెంకటేశ్వర రెడ్డి పట్ల మొండి చేయి చూపించింది. సంస్థలో డైరెక్టర్ల ఎన్నికకై రెండేళ్లకు ఒకసారి జరిగే డిపిసి (డిపార్ట్మెంటల్ ప్రమోషనల్ కమిటీ )నీ అడ్డు చూపిస్తూ కొర్రి పెట్టింది. ఇకపై డైరెక్టర్ గా కొనసాగించలేమంటూ తేల్చి చెప్పింది. దీంతో మరో ఏడు నెలలు మాత్రమే పదవి కాలం ఉన్న ఈ అధికారి సంస్థలో ఏ హోదాలో కొనసాగాలో తెలియక విఆర్ఎస్ (వాలంటరీ రిటైర్మెంట్ స్కీమ్) పెట్టే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. అయితే తమ జీవితకాలం సంస్థ ఉన్నతికై శ్రమించిన అధికారులకు చివరి పదవి విరమణ సమయం మాత్రం ఊహించని రీతిలో ఎదురవుతుంది.

### ప్రశ్నించిన మిత్రపక్షం..

సంస్థలో గత కొంతకాలంగా జరుగుతున్న చోద్యాన్ని నిశితంగా గమనించిన కాంగ్రెస్ మిత్రపక్షం సిపిఐ ఈ అంశంపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోంది.సమర్థత, నైపుణ్యం కలిగిన అధికారుల పట్ల సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును కూనంనేని ఎండగడుతున్నారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి మిత్ర పక్షమైన సిపిఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ వ్యవహారంపై గత కొంతకాలంగా అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారు. కొందరు రాజకీయ నేతలు సింగరేణిలో అవినీతికి పాల్పడుతూ.. "అడ్డున్న అధికారులందరినీ పక్కకు తప్పిస్తున్నారు" అని నేరుగా ప్రెస్ మీట్ లో చెప్పడం ఇప్పుడు పలు చర్చలకు తావిస్తోంది. దీంతోపాటు పొనం మీద నుంచి పోయిలకు పడ్డట్టు అయింది సింగరేణి పరిస్థితి అని వ్యంగ్యంగా ప్రస్తావించడంతో కోల్ బెల్ట్ ప్రాంతాలలో ఈ వ్యవహారమే ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. దీంతో సింగరేణికి సుస్తి చేసిందని పలువురు చర్చించుకుంటున్నారు. అయితే సమర్థత గల ఇద్దరు డైరెక్టర్లను అనూహ్యంగా తప్పించి.. కంపెనీ మరో ఇద్దరు నూతన డైరెక్టర్లను ఎన్నుకున్నది. ఈ అధికారులను అర్హత ప్రామాణికంగా తీసుకున్నా.. ఈ ఇరువురి పదవి కాలం ఎక్కడితో ముగిస్తుందో నన్న ప్రశ్న ఇప్పుడు అందరిలోను మొదలైంది. గతంలో ఎంతో సమర్థులుగా పేరుగాంచిన అధికారులకు ఎదురవుతున్న సవాళ్లను చూసి కొత్త డైరెక్టర్లు ఏ మెరా విధులు నిర్వహించగలుగుతారో వేచి చూడాలి మరి.

## పదవ తరగతి ఫలితాలు భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు

(మొదటి పేజీ తరువాయి...)

కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తొలుత కలెక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో ఎన్ని మార్కులు వస్తాయని విద్యార్థులు ఆలోచించకుండా వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలని కోరారు. కేవలం పదవ తరగతి మాత్రమే ప్రామాణికంగా తీసుకోరాదని, పదవ తరగతి అనేది ఒక మెట్టు మాత్రమే పదవ తరగతి తర్వాత అనేక కోర్సులు చేయాలని అన్నారు. నిరంతరం కష్టపడుతూ ఉంటే లక్ష్యాలను సాధించుకోవచ్చని అన్నారు. తాను కూడా విద్యార్థి దశలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని,పదవ తరగతి చదువుకునేటప్పుడు ఒక మంచి ఇంజనీర్ అవుదామని అనుకున్నాను, తర్వాత నా లక్ష్యాలను మార్చుకొని పట్టుదలతో చదివి ఐఏఎస్ సాధించానని తన అనుభవాన్ని విద్యార్థులతో కలెక్టర్ పంచుకున్నారు. విద్యార్థులు ఒక మంచి జీవితం కోసం ప్రేరణ కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు అన్ని రకాల పుస్తకాలు. అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థుల కోసం ప్రత్యేక స్టడీ హవర్స్, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను నియమించి నిపుణులతో ప్రేరణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పరీక్షలకు కొన్ని రోజులే సమయం ఉన్నందున సమయాన్ని వృధా చేయవద్దన్నారు. విద్యార్థులు టీవీ, ఫోన్, సోషల్ మీడియా లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు సమన్వయంతో చదువుకోవాలన్నారు. వెనుకబడిన విద్యార్థులు పై ప్రత్యేక దృష్టి సాధించాలని, హాస్టల్లో విద్యార్థులను హాస్టల్ వార్డెన్లు ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించి జిల్లాలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా శిక్షణ అందించాలని కలెక్టర్ అన్నారు. అనంతరం విద్యాశాఖ రిసోర్స్ పర్సన్ లు సైదులు, నాగరాజు శేఖర్, నాగరాజు, విజయ భాస్కర్, శ్యాం చందర్ రావు లు విద్యార్థులకు శిక్షణ తరగతుల్లో వివిధ సబ్జెక్టుల్లో మెలకువలు నేర్పారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని అనసూర్య, ఏ ఎస్ డబ్ల్యూ ఓ లు హనుమంతరావు, సునీత, హెచ్ డబ్ల్యు ఓ లు గజ్వేల్ శ్రీనివాస్, పద్మావతి, శశిరేఖ, కౌసల్య,రామ నరసయ్య, స్వప్న, కార్యాలయ సిబ్బంది నరసింహారావు, పార్వతి శశికళ, హేమంత్ , సాయి తదితరులు పాల్గొన్నారు.

# సిఎంపిఎఫ్ ట్రైపర్టైట్ సమస్యలపై సమీక్ష సమావేశం





**ఇల్లందు, ఫిబ్రవరి 18, ప్రజాజ్యోతి :**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని సింగరేణి మాజీ ఉద్యోగుల పెన్షన్, సిఎంపిఎఫ్ సమస్యల పరిష్కారం కొరకు మంగళవారం స్థానిక వైసిఓఏ క్లబ్ లో యంవిటిసి ఆధ్వర్యంలో త్రి పార్టైట్ కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా సిఎంపిఎఫ్ రీజినల్ కమీషనర్ ఎం. కనకమ్మ మాట్లాడుతూ ప్రతి 4 నెలలకు ఒకసారి ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. పెన్షన్, సియంపిఎఫ్ సమస్యలు తమ దృష్టి కి వచ్చాయని, వాటిని సకాలంలో నివృత్తి చేస్తామన్నారు. అలాగే ఉద్యోగుల సమస్యలు ఉన్నట్లయితే నేరుగా సిఎంపిఎఫ్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏరియా జిఎం వీసం కృష్ణయ్య, ఎస్ఓటూ జిఎం రామస్వామి, సిఎంపిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ పిల్లి చిరంజీవి, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, డిజియం సివిల్ రవికుమార్, ఫైనాన్స్ మేనేజర్ కె. మధుబాబు, ఎంవిటిసి మేనేజర్ మహేశ్వర్, సియంఓఏ జాయింట్ ట్రెజరర్ బి. నాగేశ్వరరావు, సీఎంపీఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ సులోచన, సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘ బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ నేత జి. యాదగిరి, ఉన్నత అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ముద్రగడ వంశీకి ఘన సన్మానం



**ఇల్లందు, ఫిబ్రవరి 18, ప్రజాజ్యోతి :**

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో ఇల్లందు నియోజకవర్గం అత్యధికంగా సభ్యత్వ నమోదు చేసినందుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ హైదరాబాద్ లో మంగళవారం జరిగిన సమావేశంలో ఇల్లందు నియోజకవర్గ అడహాక్ కమిటీ సభ్యుడు ముద్రగడ వంశీకి మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. పార్టీ నిర్మాణంలో సైతం చురుకైన పాత్ర నిర్వహించాలని పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు, అరవింద్ కుమార్ గౌడ్, టీటీడీ బోర్డు సభ్యులు నన్నూరి నర్సి రెడ్డి, మహబూబాబాద్ పార్టీ పార్ల మెంట్ కన్వీనర్ కొండపల్లి రాంచందర్ రావులు వంశీని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి పార్టీ కమిటీ వేసుకొని మండలం, పార్లమెంట్ కమిటీ నిర్మాణం చేసుకొని రాష్ట్ర కమిటీ ప్రకటిస్తామన్నారు. వంశీపై పూర్తి నమ్మకం ఉందని, అవిధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. అనంతరం ముద్రగడ వంశీ మా ట్లాడుతూ మెమొంటో ఇచ్చి సన్మానించిన పార్టీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. తనకు ఇంత మంచి అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో నిరంతరం ఇదే పట్టుదలతో ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్ర కమిటీ బాధ్యులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు కారు నర్సన్న, అయ్యోరి నాగరాజు, కడారి నటరాజ్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## బండారు తులసి ఆశయాలు సాధిద్దాం

### –పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బండారు తులసి 8వ వర్ధంతి



**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 18, ప్రజాజ్యోతి :**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను కదిలించి ప్రజా పోరాటాలు నిర్మించడమే తన ఆశయం అని, తన ఆశయాన్ని సాధించడమే అమరజీవి బండారు తులసికిచ్చే ఘన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. మహిళా శాఖ కార్యదర్శి, ఐద్వా నాయకులు తులసి 8వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టుల ప్రాధాన్యత మరింత పెరిగిందని అన్నారు. నేడు సమాజంలో పేదరికం, అసమానతలు, నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఈ సమస్యలపై మాట్లాడేది,పోట్లాడేది సిపిఎం మాత్రమేనని అన్నారు. దేశంలోని పాలకులు కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకు అనుగుణంగా నూతన ఆర్థిక విధానాలను అమలు చేస్తున్నారని, ప్రశ్నించిన వారిపై దేశద్రోహం ముద్రలు వేసి తప్పుడు కేసులు పెట్టి జైలకు పంపుతున్నారని, ఈ నేపథ్యంలో దేశానికి కమ్యూనిస్టుల ఆవశ్యకత మరింత పెరిగిందని అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ కామ్రేడ్ తులసి పార్టీ మహిళా సంఘం కార్యకలాపాలతో పాటు బహుముఖ కార్యక్రమాలు వార్డు పరిధిలో నిర్వహించడంలో కీలకపాత్ర పోషించిందని అన్నారు. సిపిఎం అఖిలభారత మహాసభలు ఏప్రిల్ నెలలో జరగనున్నాయని, ఈ మహాసభల్లో రానున్న కాలంలో పార్టీ తీసుకోవాల్సిన రాజకీయ నిర్మాణ ఎత్తుగడలపై పార్టీ కార్యకర్తలు తగు సూచనలు చేయాలని అన్నారు. ఇంకా పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్, జి ఎస్ శంకర్రావు, ఎంబి నర్సారెడ్డి, ఐద్వా జిల్లా నాయకులు ఎన్ .లీలావతి లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మచారి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సీనియర్ నాయకులు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, పట్టణ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, జీవన జ్యోతి కోరాడ శ్రీనివాస్, అజయ్ కుమార్, భూపేందర్, ఐద్వా నాయకులు పూర్ణ, ఏజే గౌతమి, నాగలక్ష్మి , రాధా, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతి వేడుకలను జయప్రదం చేయండి



**పాల్వంచ, ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి :**

నేడు జరిగే సేవాలాల్ జయంతి, కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి వేడుక, లక్ష్మీదేవిపల్లి మండలం హరిత కన్వెన్షన్ హాల్, ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద నేడు ఉదయం 10: 00 గంటలకు నిర్వహించబడుతుందని బంజారా నాయకులు తెలిపారు. భుదవారం హరిత హోటల్ ప్రాంగణంలో జరిగే శ్రీశ్రీశ్రీ సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలకు బంజార జాతి బిడ్డలుమాజీ ఎంపీపీ .ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్లు మాజీ కౌన్సిలర్లు , మా జీ ప్రజా ప్రతినిధులు గిరిజన సంఘ గిరిజన నాయకులు ప్రజా సంఘాల ఉద్యమకారులు, ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులు సంత్ శ్రీ సాధువులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. బంజారాల ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సమాజ శ్రేయ స్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయం . అ మహనియుడి 286వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,జిల్లా ఉన్నతాధికారులు, గిరిజన సంఘాల నాయకులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య శ్రీనివాస్, భూక్యా రాంబాబు, రమేష్ రాథోడ్, భానోత్ మోహన్ , రమేష్ నాయక్ , జర్పుల ఉపేందర్ , బానోత్ సక్రు , శివ, గుగులోత్ భద్రు, మాలోత్ రామనాథం, భూక్యా వంశీకృష్ణ, భుక్య లక్ పతి, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో బియ్యం వితరణ



**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 18 ప్రజాజ్యోతి :**

పట్టణంలోని ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో మంగళవారం భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితికి బియ్యం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపేందుకు యశోద ఫౌండేషన్ వారు చేస్తున్న సేవలను ప్రశంసించారు. తమ అసోసియేషన్ తరపున తమవంతు సాయంగా బియ్యం అందిస్తున్నామని, పట్టణంలో ఉన్న మిగతా స్వచ్ఛంద సంస్థలు, గ్రామ పెద్దలు యశోద ఫౌండేషన్ వారికి సహకరించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, డి. కృష్ణమూర్తి, ఎం వి ఎస్ నారాయణ, నాళం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపిఎఫ్ ను వెంటనే అప్డేట్ చేయాలి



**ఇల్లందు, ఫిబ్రవరి 18, ప్రజాజ్యోతి :**

సింగరేణి సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపిఎఫ్ ను వెంటనే అప్డేట్ చేయాలని ఏఐటీయుసీ బ్రాంచ్ కార్యదర్శి ఎండి. నజీర్ అహ్మద్, సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య లు కోరారు. మంగళవారం ఏఐటీయుసీ ఆధ్వర్యంలో సిఎంపిఎఫ్ రీజనల్ కమీషనర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపిఎఫ్ ను 2024 సంవత్సరం మార్చి వరకు అప్డేట్ చేసి కాంట్రాక్ట్ కార్మికులందరికీ పాసు బుక్కులను ఇవ్వాలని, సీఎంపిఎఫ్ ను ఆన్లైన్ చేయాలని, సీఎం పీఎఫ్ లో కాంట్రాక్ట్ కార్మికులకు లోన్ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. సింగరేణిలో ప్రతినెల కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల నుండి సీఎంపిఎఫ్ కు డబ్బులు కట్ అవుతున్నప్పటికీ ఇప్పటికప్పుడు వాటి వివరాలను కాంట్రాక్ట్ కార్మికులకు తెలియజేయడంలో సీఎంపీఎఫ్ సంస్థ, సింగరేణి అధికారులు వైఫల్యం చెందుతున్నారని ఆరోపించారు. గత 2 సంవత్సరాల నుండి సీఎంపిఎఫ్ వడ్డీ లెక్కలతో సహా ఎందుకు అప్డేట్ చేయడం లే దని ప్రశ్నించారు. తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులందరికీ సీఎంపిఎఫ్ డబ్బుల ను ఖాతా బుక్కులలో అప్డేట్ చేసి వివరాలు తెలపాలని కోరారు. నాయకులు దాసరి రాజారాం, షేక్ వలి, పండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లింగ బసవేశ్వర స్వామి జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన కోరం సురేందర్

**టేకులపల్లి, ఫిబ్రవరి18, ప్రజాజ్యోతి :**

టేకులపల్లి మండలం కోయగూడెం పంచాయతీ ఇప్పలతండా గ్రామంలో ఈ నెల 22వ తేదీ నుండి జరిగే శ్రీ లింగ బసవేశ్వర స్వామి జాతర మహోత్సవ పోస్టర్ ను మంగళవారం కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోయగూడెం మాజీ సర్పంచ్ కోరం ఉమా జాతర నిర్వాహక కమిటీ, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నాం

## జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్



**టేకులపల్లి, ఫిబ్రవరి 18, ప్రజాజ్యోతి :**

అబివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేంధర్ అన్నారు. మంగళవారం మండలంలోని సుక్కాలబోడు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. పెట్రామ్ చెలక లో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తాగునీటి కోసం బోర్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే గ్రామంలో 300 మీటర్ల సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని వారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈది గణేష్, సర్దార్, రామ, దేవ, పంతులు, ప్రసాద్, పూల్సింగ్, భంగ్య తధితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పథకంతో లబ్ధి పొందాలి



**పాల్వంచ(రూరల్ ), ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి :**

ఉపాధి హామీ పనులకు వచ్చిన ప్రతి ఒక్కరు 300 రూపాయలు వేతనం వచ్చే విధంగా కొలతల ప్రకారం పనిచేయాలని డి ఆర్ డి ఓ అండ్ అదనపు కలెక్టర్ విద్యా చందన సూచించారు. మంగళవారం జగన్నాధపురం గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న రోడ్డు పనిని పరిశీలించి మస్టర్లను రోల్ కాల్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ ఎండ తీవ్రత పెరుగుతుంది కాబట్టి ఉదయం త్వరగా వచ్చే పని చేసుకోవాలని, బోరు ఉన్న ప్రతి రైతు ఫారం పాండు ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించుకోవాలని, పొలాలకు వెళ్లడానికి రైతులు అంగీకరించినట్లయితే కొత్త రోడ్డు నిర్మాణం చేయడం జరుగుతుందని సూచించారు. పని ప్రదేశంలో గ్రామ పంచాయతీ ద్వారా మంచినీరు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి ,టెక్నికల్ అధికారి రాజు, ఏపీవో పోరండ్ల రంగా, టి ఏ శ్రీను, కార్యదర్శులు సాయిరాం, రవికుమార్, క్షేత్ర సహాయకులు శంకర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ముత్తంగి అలంకారంలో భద్రాద్రి రామయ్య



**భద్రాచలం, ఫిబ్రవరి 18 ప్రజాజ్యోతి :**

శ్రీ సీతారామచంద్రస్వామి వారు సోమవారం ముత్తంగి అలంకారంలో భక్తులకు భద్రాచలంలోని దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వా మి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థిని చదువు కోసం ఆర్థిక సాయం

**– ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి**

**– వైద్యులు డాక్టర్ అక్కినేని లోకేష్**



**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 18 ప్రజాజ్యోతి :**

భద్రాచలం పట్టణం లోని ఆదర్శనగర్ కాలనీకి చెందిన పేద విద్యార్థిని గుండిపూడి ఛార్మిల భద్రాచల పట్టణం లోని లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కళాశాలలో బైపిసి మొదటి సంవత్సరం చదువుతుండగా, బాగా చదువుకోవాలన్న ఆకాంక్ష తపన ఉన్నా కూడా ఆర్థిక పరిస్థితి బాగోలేక చదువు కష్టంగా మారింది. గత కొంతకాలంగా తల్లి దండ్రుల ఆరోగ్యం బాగోలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతుండటంతో విద్యార్థి చదువు కష్టంగా మారడంతో ఈ విషయం తెలుసుకున్న మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ పేద విద్యార్థి చదువు కోసం ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ సురక్ష హాస్పిటల్ డైరెక్టర్ ప్రముఖ క్రిటికల్ వైద్య నిపుణులు డాక్టర్ అక్కినేని లోకేష్ చేతుల మీదుగా పేద విద్యార్థినికి 23000/- వేల రూపాయలు అందజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ అక్కినేని లోకేష్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న పేద విద్యార్థినికి నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. అలాగే విద్యార్థిని ఉద్దేశించి మాట్లాడుతూ ఇష్టంతో కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఉండాలని కోరారు. ప్రశాంతత వాతావరణంలో ఎగ్జామ్స్ మంచిగా రాయాలని కోరారు. అలాగే ఆర్థిక సహాయం అందించిన యస్ ఎల్ బి టీ పెయింట్స్ యజమానులు సెట్టి. వేణు రాజ్, వి వి సూర్య తేజ , అబ్దుల్ ఊఫర్ లను , ట్రస్ట్ సభ్యులను అభినందించారు. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల. మురళి మాట్లాడుతూ పేద విద్యార్థినికి చదువుకోవాలని తపన ఆకాంక్ష ఉండి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పరిస్థితి మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి ట్రస్ట్ సభ్యులు 8000 రూపాయలు యస్ ఎల్ బి టీ పెయింట్స్ 10000 రూపాయలు శ్రీ సురక్ష హాస్పిటల్. డాక్టర్ అక్కినేని లోకేష్ డాక్టర్ సూరపనేని. శ్రీ క్రాంతి లు 5000 రూపాయల సహకారంతో పేద విద్యార్థినికి 23 వేల రూపాయలు మొదటి సంవత్సరం చదువు కోసం అందజేశామని తెలిపారు. పేద విద్యార్థిని చదువు కోసం అడగగానే స్పందించి ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన డాక్టర్స్ కి ,యస్ ఎల్ బి టీ పెయింట్స్, ట్రస్ట్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థిని బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. చదువుకు పేదరికం అడ్డు కాదని అన్నారు. ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యం కోసం నిరంతరం కృషి చేస్తే విజయం సొంతం అవుతుందని అన్నారు. భవిష్యత్తులో డాక్టర్ అవ్వాలనే లక్ష్యంతో బాగా చదివి వైద్య విద్యలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు, సాయికుమార్, కోమటిరెడ్డి చైతన్య, జే .నాగరాజు, బూరం నవీన్ , ఎడ్విన్ కిషోర్, పాల్గొన్నారు.

# మిర్చి క్వింటాకు 25 వేల రూపాయలు మద్దతు ధర ఇవ్వాలి

## రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ




**పాల్వంచ, ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి :**

కొత్తగూడెం కేంద్రంగా మార్కెట్ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ డిమాండ్ చేశారు. మిర్చి ధర రోజు రోజుకి పడిపోతున్న నేపథ్యంలో కింటా మిర్చి 25 వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించాలని అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మార్కెట్ లేకపోవడం వల్ల మిర్చి రైతులు తీవ్రంగా ఇబ్బందులు గురవుతున్నారని మిర్చి రైతుల సౌలభ్యం రీత్యా కొత్తగూడెం కేంద్రంగా మార్కెట్ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. మంగళవారం అల్లూరి సెంటర్లో మంచి కంటి భవన్లో జరిగిన పాల్వంచ మండల తెలంగాణ రైతు సంఘం సమావేశంలో ఆయన పాల్గొన్నానరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిర్చి సాగు కి ఎకరానికి రెండు లక్షల పైన ఖర్చు వస్తుందని నేడు మిర్చికి క్వింటా 12 13 వేల రూపాయలకి పడిపోవటం వల్ల మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. మిర్చి రైతులు అప్పుల నుంచి బయట పడాలంటే నేడు 25వేల రూపాయలు క్వింటా ధర ప్రభుత్వ నిర్ణయిస్తే తప్ప పరిష్కారం లేదని ఆయన చెప్పారు. గతంలో 26 వేల రూపాయలు కూడా మిర్చి క్వింటా అమ్మిందని నేడు సగానికి పడిపోవడం వల్ల రైతాంగం లబోదిబోమని మొత్తుకుంటున్నారని ఆయన చెప్పారు ఈ ధరలు ఇదే విధంగా ఉంటే భవిష్యత్తులో మిర్చి సాగు చేసే అవకాశం లేదని దాని వలన మార్కెట్లో మిర్చి వేళ్లలో సరుకుగా మారే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 30 వేల ఎకరాల్లో మిర్చి సాగు అవుతుందని సాగైనా మెచ్చిని అమ్ముకోవడానికి మార్కెట్ లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు ఖమ్మం వరంగల్ లాంటి మార్కెట్లకి వెళ్ళటానికి వేలాది రూపాయలు ట్రాన్స్పోర్ట్ ఖర్చు అవుతుందని ఆయన అన్నారు దీన్ని దృష్టిలో పెట్టుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం కేంద్రంగా మార్కెట్ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు దాంతో రైతాంగానికి అన్ని విధాల ఉపయోగ ఉంటుందని మార్కెట్ అందుబాటులోకి వస్తుందని ట్రాన్స్పోర్ట్ ఖర్చులు మిగలడానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కొండబోయిన వెంకటేశ్వర్లు, మండల నాయకులు పాకల వెంకట్రావు, భూక్యాలాలు వినోద, అచ్చయ్య, సైదులు, శ్రీను, దేవా తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై వామపక్షాల

# నిరసన కార్యక్రమం జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య

**ఆళ్ళపల్లి, ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి :**

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై నేడు జరిగే వామపక్షాల నిరసన లను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్పొరేట్ అనుకూలంగా, కార్మిక, కర్షక, పేద ప్రజల వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ ఫిబ్రవరి 19న వామపక్షాలు చేపట్టిన నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు సారంగపాణి, బట్టు ప్రసాద్ లు పిలుపునిచ్చారు. మంగళవారం ఆళ్లపల్లి మండల కేంద్రం లో నిర్వహించిన వామపక్షాల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, భీమా రంగంలో 100% ఎఫ్డిఐ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం నకు 50% నిధులు కేటాయింపులు పెంచి పట్టణాలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. వైద్య,విద్యా రంగాలకు జిడిపి 3 శాతం చొప్పున కేటాయించాలని, ఎస్టి, ఎస్సి రంగాలకు మహిళ, శిశుసంక్షేమ కేటాయింపులు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 19 జరిగే నిరసన కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు మెస్సు గోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ మండల నాయకులు వజ్జ పగడయ్య, సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బత్తిని సత్యం తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయ అధునాతన భవనం ఆకట్టుకునేలా ఉంది

**– విశ్రాంత ఉద్యోగులుగా తమ వంతు సహకారం అందిస్తాం**



**విశ్రాంత ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతున్న కొల్లు నాగేశ్వరరావు**

*కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి*

గ్రంథాలయం కోసం ఏర్పాటు చేసిన నూతన భవనం కార్పొరేట్ స్థాయిలో ఆకట్టుకునేలా ఉందని విద్యానగర్ కాలనీ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు, కార్యదర్శి సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం నూతన గ్రంథాలయ భవనాన్ని సందర్శించిన వారు అందుబాటులోనికి తెచ్చిన సదుపాయాలు సౌకర్యాలపై స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వపరంగా కార్పొరేట్ స్థాయిలో చక్కటి వాతావరణం ఆహ్లాదకరమైన పరిస్థితుల నడుమ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ నూతన భవనం లోని ఏర్పాట్లను చూస్తుంటే ఇది నిజంగా ప్రభుత్వ కార్యాలయమైన అనే అనుమానాలు వ్యక్తం కాక మానవని చెప్పారు. ఇక్కడున్న సదుపాయాలను చూస్తుంటే వేరే రేంజ్ లో ఉన్నాయని, విద్యార్థులు కూర్చుని చదువుకునేందుకు అన్ని రకాల పుస్తకాలను అందుబాటులోకి తేవడం గమనార్హం అని చెప్పారు. గ్రంథ పాలకురాలుగా పనిచేస్తున్న మణి మృదుల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పోటీ పరీక్షలకు సిద్ధపడే వారికి అనునిత్యం అందుబాటులో ఉంటూ సహకారం అందిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ మధ్యకాలంలో గ్రంథాలయం పై ఆధారపడి చదివిన అనేకమంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం వెనుక గ్రంథ పాలకురాలి కృషి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందని తెలిపారు. గతంలో మాదిరిగానే నూతన గ్రంథాలయానికి కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, పోటీ పరీక్షలకు సిద్ధపడే వారికి విశ్రాంత ఉద్యోగుల తరఫున సహకరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి కేశవ రావు, రాములు, శివరామకృష్ణ, గురుమూర్తి, సాంబయ్య, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్ళపల్లి మండల కేంద్రంలో న్యాయ చైతన్య సదస్సు




*ఆళ్ళపల్లి, ఫిబ్రవరి18, ప్రజాజ్యోతి :*

మండల కేంద్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, గొల్లపూడి భానుమతి , లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, పి నిరంజన్ రావుల ఆధ్వర్యంలో మంగళవారం న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆళ్ళపల్లి మండలంలో మొదటగా రైతులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసే సమయంలో కచ్చితంగా లైసెన్స్ షాపులోనే తీసుకోవాలని సూచించారు. అలాగే విత్తనాలు కొన్న, పురుగు మందులు కొన్న కచ్చితంగా రసీదు తీసుకోవాలని తెలిపారు. ఆళ్ళపల్లి మండలం పెద్ద వెంకటాపురం రైతుల అభ్యర్థన మేరకు, త్రీఫేస్ మోటార్ కరెంట్ లైన్, రోడ్డు, సంబంధిత విషయాలు అధికారుల ద్వారా, తక్షణమే న్యాయం జరిగేటట్లుగా చూస్తాము అని, అలాగే యువత మత్తు పదార్థాలకు బానిసలకు కాకుండా, సన్మార్గం వైపు నడవాలని, దుర్ వ్యసనాలకు దూరంగా ఉండాలని, మోటార్ వెహికల్ లైసెన్సు ఉండాలి అని, అలాగే ఇన్సూరెన్స్ కూడా ఉండాలని, ఒకవేళ వారికి లేనట్లయితే, 50 నుంచి 100 మంది ఉన్నట్లయితే వారికి ఇన్సూరెన్స్ కంపెనీ పిలిచి ఇన్సూరెన్స్ కలిపిస్తామని , ఆర్టీఏ వారిని పిలిచి లైసెన్స్ కూడా ఇప్పించడంజరుగుతుందని, జడ్జి పేర్కొన్నారు. మారుమూల గ్రామాలలో జరిగే బాల్య వివాహాలు పద్ధతిని ప్రోత్సహించకూడదని, అలా ఎవరైనా జరిపితే, వివాహము చేసిన వారిపైన, ఆవివాహానికి హాజరైన వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. బాల బాలికలను ఎవరైనా బాల కార్మికులగా పనిలోచేర్చుకుంటే వారి పైన చట్టారీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, పి ఎల్ వి గుండె బోయిన రామకృష్ణ, వ్యవసాయ అధికారి, ఏవో, కే అనిల్ కుమార్, ఏ.ఈ.ఓ. రావూరి విజయ వంశీ, ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, మండలంలోని ఆళ్ళపల్లి, ఇప్పన పల్లి, పెద్ద వెంకటాపురం, రామానుజగూడం, మైలారం, పాతూరు, ఈ గ్రామ రైతులు,గ్రామ పెద్దలు యువకులు, గోగ్గెల లక్ష్మయ్య, జార రాజేందర్, ఈసం వెంకయ్య, కుంట వెంకటరాములు, గౌరబోయిన సుబ్బారావు, నాగపాణి, కండె రామ్మూర్తి, గాద రాజు, చెన్నయ్య, శేఖర్, తదితర గ్రామ పెద్దలు రైతులు, యువకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జెన్కో ఉద్యోగ ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**జెన్కో డైరెక్టర్ ధర్మల్ ఉన్నతాధికారులను కలిసిన కేటీపీఎస్ 11 04 యూనియన్ నాయకులు**



*కొత్తగూడెం కలెక్టరేట్ , ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి*

తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కేటీపీఎస్ కు చెందిన 11 0 4 యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే కోటేశ్వరరావు, వి దుర్గ అశోకులు మంగళవారం హైదరాబాదులోని విద్యుత్ సౌదా జెన్కో ధర్మల్, హెచ్ఆర్, ఉన్నతాధికాలను కలిసి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా దుర్గా అశోక్ , కోటేశ్వరరావు ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న వేల మంది కార్మికుల ఎదుర్కొంటున్న ప్రధానంగా 19 సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి వినతి పత్రం ద్వారా తీసుకెళ్లడం జరిగింది అన్నారు, సీనియర్ ఫోర్ మెన్ పోస్టుల భర్తీ ప్రభుత్వం ఇవ్వవలసి ఉందని, మరొక పర్యాయం నివేదిక పంపుతామని జెన్కో డైరెక్టర్లు తమకు హామీ ఇచ్చినట్లు తెలిపారు, అదేవిధంగా కారుణ్య నియామకాలలో డిప్లమో, బీటెక్ విద్యా అర్హత కలిగిన అభ్యర్థులకు సబ్ జూనియర్ పోస్టులు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు వారు



తెలిపారు, వైటిపిఎస్ ఉద్యోగుల నెలవారి మెడిసిన్స్ కొనుగోలుకి ప్రస్తుతం లక్ష రూపాయల ఇస్తున్నారని దానికి మూడు లక్షల రూపాయలు పెంచాలనే కోరగా చీఫ్ ఇంజనీర్ తో చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు, కేటీపీఎస్ నందు జి టైపు క్వార్టర్ల అలాట్మెంట్ హెచ్ఆర్ఏ విషయాన్ని త్వరలో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు, వై టి పి ఎస్ దామరచర్ల ఉద్యోగుల బస్సు సౌకర్యాన్ని చీఫ్ ఇంజనీర్ తో చర్చించి పోందం ఉద్యోగులకు ఏర్పాటు చేస్తామని జనుకో ఉన్నతాధికారులు తమకు హామీ ఇచ్చినట్లు తెలిపారు, అదేవిధంగా కే టి పి ఎస్, కే టి పి పి మందు నిరుపయోగముగా ఉన్న కిందిస్థాయి ఉద్యోగుల కోటర్లను ఆర్టిజన్ వర్గానికి అందజేయాలని తాము కోరగా ఈ విషయంలో తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు, కేటీపీఎస్ 5 6 దశ, కే టి పి పి తదితర ధర్మల్, ఎం హెచ్ ఎస్ పోచంపాడు తదితర ప్రాంతాలలో పోస్టుల భర్తీ విషయంలో ప్రభుత్వం నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని, ఎందుకు సంబంధించిన విషయాన్ని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లుగా వారు తెలిపారు, అదేవిధంగా హెచ్ఆర్ కూడా విడుదల చేయాలని కోరగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు యూనియన్ నాయకులు పాల్గొనటం తెలిపారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతగా మర్కోడు జట్టు



*ఆళ్ళపల్లి, ఫిబ్రవరి18, ప్రజాజ్యోతి :*

మండలంలో నిర్వహించిన ఎంపీపీఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్లో విజేతగా మర్కోడ్ టీం గెలుపొందింది. ఈ సందర్భంగా మొదటి బహుమతి 16000 మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి రెండో బహుమతిగా సుతారి కృష్ణ పదివేలు రంగాపురం టీంకి అందజేశారు . గెలుపొందిన రన్నర్ టీంకి ఎంపీపీఎల్ కప్పు అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మ్యాన్ అఫ్ ది సిరీస్ లో క్రీడాకారులకు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక శారీరిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతరావు , టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు ,కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి, కృష్ణారి, వెలిశాల కార్తీక్, ఓకే కిషోర్ బాబు, కొమరం రామ్మూర్తి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు .

# పిల్లలతో స్విమ్మింగ్ చేసిన ఎమ్మెల్యే



*ఇల్లందు, ఫిబ్రవరి 18, ప్రజాజ్యోతి:*

మున్సిపాలిటీ లేక్ పార్క్ లో ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్ లో మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య పిల్లలతో కలిసి సరదాగా సిమ్మింగ్ చేసి అలరించి సిమ్మర్లను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్విమ్మింగ్ వల్ల ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ స్విమ్మింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బొళ్ల సూర్యం, ఉల్లింగ సతీష్ మాజీ కౌన్సిలర్ అంకెపాక నవీన్, వారా రవి, నాయకులు పెద్దినేని హరినాథ్ బాబు, శివ, తదితరులు పాల్గొన్నారు.

# రెక్కల రామక్క జాతర సందర్భంగా వాలీబాల్ ఆటల పోటీలు ప్రారంభం

*ఆళ్ళపల్లి, ఫిబ్రవరి18, ప్రజాజ్యోతి :*

మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ పరిధిలో గల పెద్దూరు కొమరం వారి ఇలవేల్పు శ్రీ రెక్కల రామక్క జాతర సందర్భంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను మంగపేట మాజీ ఎంపీపీ కొమరం రామ్మూర్తి, కొమరం రాంబాబు, సత్యనారాయణ చేతుల మీదుగా మంగళవారం రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. తదనంతరం ఈ క్రీడలను సమర్థవంతంగా నిర్వహించుటకు పీఈటీలకు, పిడిలకు కొమరం వారి నిర్వహణ కమిటీ మెంబర్ ద్వారా మాజీ జడ్పిటిసి కొమరం హనుమంతరావు, మంగపేట మాజీ ఎంపీపీ కొమరం రామ్మూర్తి, కొమరం రాంబాబు చేతుల మీదుగా కొమరం వారి ఇలవేల్పు శ్రీ రెక్కల రామక్క స్పోర్ట్స్ డ్రస్ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్తయ్య, చంద్రం, నరసయ్య, కొమరం బుచ్చయ్య, కొమరం వెంకటేశ్వర్లు, కొమరం సతీష్, పిడీలు వెంకటనారాయణ, రవి, తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల పిల్లల కోసమే తన ప్రాణాన్ని వదిలాడు

**తన ప్రాణాన్ని పనంగా పెట్టి ఎస్ ఆర్ డి జి పాఠశాల విద్యార్థులను కాపాడిన బస్సు క్లీనర్ శ్రీనివాస్**

**అయినా స్పందించని పాఠశాల యాజమాన్యం**

**న్యాయం కోరుతూ మృతదేహంతో బంధువులు ఆందోళన**

**రామ్ నగర్ లోని ఎస్సార్ డీజీ పాఠశాల ముట్టడి**

*చుంచుపల్లి ఫిబ్రవరి18, ప్రజాజ్యోతి :*

తాను పనిచేస్తున్న పాఠశాలల విద్యార్థుల ప్రాణాలు కాపాడేందుకు తన ప్రాణాన్ని త్యాగం చేసి మృత్యువాత పడిన దేశబోయిన శ్రీనివాస్ పట్ల పాఠశాల యాజమాన్యం కనీసం కనికరం లేకుండా పట్టించుకోకపోవడంతో ఆగ్రహించిన మృతుడి బంధువులు మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యానగర్ కాలనీ పంచాయతీ పరిధిలోని రామ్ నగర్ లో ఉన్న ఎస్సార్ డీజి పాఠశాలల వద్ద శ్రీనివాస్ మృతదేహంతో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఈనెల 13న విధి నిర్వహణలో రాంనగర్ ఎస్సార్ డిజీ పాఠశాల నుంచి బస్సులో జూలూరుపాడుకు చేరవేసేందుకు వెళ్ళాడు. అదే క్రమంలో పడమటి నరసాపురం వద్ద బస్సు దిగి విద్యార్థులు వెళుతున్న క్రమంలో కొత్తగూడెం నుంచి ఖమ్మం వెళ్లే దారిలో అతివేగంగా వస్తున్న టాటా మ్యాజిక్ వాహనం విద్యార్థుల వైపు దూసుకు వస్తున్న క్రమంలో అది చూసిన బస్సు క్లీనర్ శ్రీనివాస్ వెంటనే విద్యార్థులను రోడ్డుపై నుంచి తప్పించి టాటా మ్యాజిక్కు తన ప్రాణాన్ని బలికున్నాడు. ఈ సంఘట న చూసిన పాఠశాల చిన్నారులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గుర్రై ఆర్తనాదాలు చేశారు. సంఘటన చూసిన స్థానికులు హుటాహుటిన శ్రీనివాస్ మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించారు. శ్రీనివాస్ వైద్యం పొందుతూ మృత్యువాత పడ్డాడు.

### మృతుడి శ్రీనివాస్ పట్ల జాలి చూపని పాఠశాల యాజమాన్యం

తాను పనిచేస్తున్న పాఠశాలలో విద్యార్థుల ప్రాణాలను కాపాడి తన ప్రాణాలను కోల్పోయిన దేశ బోయిన శ్రీనివాసు కుటుంబాన్ని ఆదుకోవడంలో పాఠశాల యాజమాన్యం కనీసం కనికరం లేకుండా ప్రవర్తించడంతో ఆగ్రహానికి లోనైన మృతుడు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు న్యాయం కోరుతూ మృతదేహాన్ని రాంనగర్ లోని ఎస్సార్ డీజీ పాఠశాల ముందు పెట్టి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. విధి నిర్వహణలో మృత్యువాత పడ్డ శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకోవాలని అ దే పాఠశాలలో పనిచేస్తున్న బస్సు డ్రై వర్లు క్లీనర్లు డిమాండ్ చేశారు. విధి ని ర్వహణలో రోడ్డు ప్రమాదంలో మృ తి చెందిన శ్రీనివాస్ కుటుంబానికి రూ . 20 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డి మాండ్ చేశారు. అయినప్పటికీ పాఠశాల యాజమాన్యం పట్టించుకోకపోవడంతో శ్రీనివాస్ మృతదేహాన్ని పాఠశాల సమీపంలోని రోడ్డు పై ఉంచి కుటుంబీకులు న్యాయం చేయాలని కన్నీ రు మున్నీరయ్యారు. అతనికి భార్య రాజకుమారి, కుమార్తె యమునలు ఉన్నారు.





### కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయాం

### న్యాయం చేయాలని చేతులెత్తి వేడుకున్న శ్రీనివాస్ కుమార్తె యమునా

తన కుటుంబాన్ని అన్ని రకాలుగా సాదుకుంటున్న తన తండ్రి విధి నిర్వహణలో తన ప్రాణాన్ని పణంగా పెట్టి విద్యార్థులను కాపాడినప్పటికీ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీరని అన్యాయం అని తన కుటుంబాన్ని అన్ని రకాలుగా పాఠశాల యాజమాన్యమే ఆదుకోవాలని మృతుడి శ్రీనివాస్ కుమార్తె యమున చేతులెత్తి వేడుకుంది. అతివేగంగా వచ్చి ఢీకొట్టిన టాటా మ్యాజిక్ వాహనం డ్రైవర్ పరారీలో ఉన్నాడని వాహనానికి సంబంధించిన యజమాని ముందుగా తన కుటుంబంతో బేరాసారాలాడి ఎలాంటి సాయం చేయకుండా తప్పించుకు తిరుగుతున్నాడని వాపోయింది. తన తండ్రికి న్యా యం జరిగేంత వరకు పోరాడుతానని హెచ్చరించింది.

### పాఠశాల యాజమాన్యానికి భరోసా

### మెండుగా పోలీసుల అండదండలు

రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన శ్రీనివాస్ కుటుంబీకులు న్యాయం కోరుతూ పాఠశాల ముందు ఆందోళన చేపడితే చుంచుపల్లి పోలీసులు ఓవరాక్షన్ చేస్తూ ఆందోళనకారులపై అడ్డుపడుతూ అక్కడనుండి దౌర్జన్యంగా వెళ్లగొట్టడం వెనక పలు అనుమానాలు ఉన్నాయని మృతుడి భార్య రాజకుమారి, కుమార్తె యమున ఆరోపించారు. పేదల పక్షాన నిలవాల్సిన పోలీసులే పాఠశాల యాజమాన్యాన్ని కాపాడు టం ఏమిటని ఇదెక్కడి న్యాయం అంటూ ప్రశ్నించారు. మృతుడి శ్రీనివాస్ కి న్యాయం జరగకపోతే ఎస్సార్ డీజీ పాఠశాలల బస్సు కదిలేది లేదని డ్రైవర్లు సైతం హెచ్చరిస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరం దంపతులు

*టేకులపల్లి, ఫిబ్రవరి 18, ప్రజాజ్యోతి :*

మండలంలోని కోయగూడెం పంచాయతి హనుమతండ గ్రామం నివాసి గుగులోత్ మన్సింగ్ కుమారిడి రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను మంగళవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ఉమా దంపతులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇది గణేష్, భూక్య సర్దార్, సురేంధర్ తదితరులు పాల్గొన్నారు.

